# CENTRAL BOARD OF SECONDARY EDUCATION

## CLASS XII -2019-20

## TELANGANA TELUGU (CODE-089)

## SAMPLE QUESTION PAPER

Time: 3 Hrs Marks: 80

## భాగం–అ

I. క్రింది పద్యపాదమును గణవిభజనచేసి,లక్షణములను వివరించండి 3మా

"పరుల ధనమునకు,విద్యా/ పరిణతికిం దేజమునకు ,బలమునకు మనం"

II. క్రింది పద్యపాదమును గణవిభజనచేసి, సరైన సమాధానములను ఎన్నుకొని రాయండి 3మా

'అక్కట ! ధర్మనందనుని యాస్యమునందొకనాడు గీడుప'

1) పై పద్య పాదము యే వృత్త పద్యానికి చెందినది

అ) ఉత్పల మాల ఆ) చంపక మాల ఇ) శార్దూలము ఈ) కందము

2) పై పద్యములో యతిమైత్రి సంఖ్య

అ) 14 ఆ) 10 ఇ) 12 ఈ) 13

3) పై పద్య పాదములో గల గణాలు ఏవి?

అ) న,జ,భ, జ,జ ,జ,ర ఆ) స,భ,ర,న,మ,య,వ

ఇ) భ,ర,న,భ,భ,ర,వ ఈ) మ,స,జ,స,త,త,గ

III. అర్థాంతరన్యాసాలంకారమును వివరించండి 3 మా.

IV. కింద ఇవ్వబడిన అలంకార పాదమును చదివి, సరైన సమాధానములను ఎన్నుకొని రాయండి 3మా.

'ఓ రాజా ! నీ కీరి హంసవలె ఆకాశ గంగలో ఓలలాడుచిన్నది

1) ఇందులో గల అలంకారము

అ) ఉత్ప్రేక్ష ఆ) ఉపమ ఇ) శ్లేష ఈ) అతిశయోక్తి

2) ఇందులో గల ఉపమానము ఏమిటి?

అ) రాజు కీర్తి ఆ) హంస ఇ) ఓలలాడు ఈ) వలె

3) ఉపమాలంకార లక్షణము

అ) ఒక దానిని చూచి మరొకటిగా భ్రమించుట

ఆ) ఉపమానోప మేయములకు చక్కని సాదృశ్యము చెప్పడము

ఇ) స్తుతి చేత నింద కాని నింద చేత స్తుతికాని తోచునట్లు చెప్పుట

ఈ) చెప్ప వలసిన దానిని ఎక్కువ చేసి చెప్పుట

V. అనువదించండి 5మా

Democracy is a widely accepted form of government today .The 20th Century witnessed the large–scale expansion of democracy across different parts of the globe. Even those governments that are criticized for being non-democratic try to portray themselves as

democratic. Many international organizations and academics try to examine claims of being democratic by checking whether key aspects of democracy are actually operational in a given country. These check lists are not entirely flawless, but they do give us some idea about the extent of truth when a government or country claim they are democratic.

## భాగం–ఆ

VI. క్రింది గద్యాంశమును చదివి ,క్రింద ఇవబడిన ప్రశ్నలకు సమాధానములివ్వండి 5 x 2 = 10 మా

ప్రగాఢ విషయములోనే కాదు ,సామాన్య విషయములలో సైతము జపనీయులు మహత్వము తిలకించెదరు.సృష్టించుదురు.ఇందుకు వారి హైకూ కవితయు, సుమియా చిత్రకళయు ముఖ్య తార్కాణములు. జపనీయుల మీద జైన్,బౌద్ధ ప్రభావము ఎక్కువగా ఉన్నది.జైన సిద్ధాంతము అనుసరించి ఏ పనిని ప్రయత్నించి చేయకూడదు.ఏ కార్యమైనను మెరుపు వలె దాని యంతట అదే తృటిలో సంఘటింప వలెను.

హైకూ అనగా మూడు పంక్తులు కలిగిన పదిహేడు మాత్రల త్రిపద.దీనిని ఒక్క తృటి కాలములోనే ఆలోచన ఎట్టిదియు లేకుండా మెరుపు మెరిసిన రీతిగా కవి రచించును.ఇట్టిదియే సుమియా చిత్రము. సిరాతో కుంచెను ఎచ్చటనూ ఆపక ఒక్క క్షణమున ఈ చిత్రపు రచన జరుగును.నిజానికి హైకూ ఒక ఒక చందోవిశేషము. కాని దానిని అలా పరిమితము చేయలేము. జపనీయ కవిత్వములో అది ఒక ఉన్నత సంవేదన. హైకూలో మొదటి పాదములో అయిదు,రెండవ పాదములో ఏడు,మూడవ పాదములో అయిదు చొప్పున పదిహేడు మాత్రలు ఉంటాయి.తెలుగులో రాస్తున్న వాళ్ళెవరూ జపాన్ కవితలోని మాత్రల లెక్క పాటించడము లేదు. అందు వల్ల ప్రత్యేకంగా హైకూ అని చెప్పకపోతే వీటిని మినీకవితలు అనాల్సి వస్తుంది.

ClassResult.in

ప్రశ్నలు:

1. ఎ) జపనీయుల మీద ఎవరి ప్రభావము ఎక్కువగా ఉన్నది?

   అ) బౌద్ధ ప్రభావము ఆ) జైన ప్రభావము

   ఇ) జైన బౌద్ధ ప్రభావము ఈ) పై సమాధానములు అన్నియు సరియైనవే

   బి) జపనీయులు మహత్వమును ఎందు తిలకించెదరు

   అ) సామాన్య విషయము ఆ) ప్రగాఢ విషయము

   ఇ) రెండూ సరియైనవి ఈ) రెండూ సరియైనవి కావు

2. ఎ) జపనీయులు సామాన్య విషయములో సైతము మహత్వము తిలకించెదరు అనుటకు తార్కాణమేది?

   అ) సుమియా చిత్రకళ ఆ) హైకూ కవిత

   ఇ) సుమియా చిత్ర కళ మరియు హైకూ కవిత ఈ) పైవేవియూ కావు

   బి) యే సిద్ధాంతమునననుఅసరించి పనిని ప్రయత్న పూర్వకంగా చేయకూడదు

   అ) జైన సిద్ధాంతము ఆ) అద్వైత సిద్ధాంతము ఇ) బౌద్ధము ఈ) యేవీకావు

3. ఎ) హైకూలో ఉండే పంక్తులు

అ) మూడు ఆ) పదిహేడు

ఇ) పదిహేను ఈ) పద్దెనిమిది

బి) జపనీయ కవిత్వములో ఉన్నది

అ) ఆవేదన ఆ) నిర్వేదన

ఇ) సంవేదన ఈ)పైవేవియూకావు

4. ఎ) తెలుగు వారి హైకూలను ఏమన వచ్చు?

అ) నానీలు ఆ) వచన కవితలు

ఇ) మినీ కవితలు ఈ) పద్యములు

బి) హైకూలో ని రెండవ పాదములో ఎన్ని మాత్రలు ఉంటాయి

అ) ఒకటి అ) అయిదు ఇ) ఏడు ఈ ) మూడు

5. ఎ) ఈ గద్యములో ఇంక్ అను పదమును తెలుపు మాటను తెలుపండి

అ) కుంచ ఆ) సిరా ఇ) హైకూ ఈ) చిత్రము

బి) ఆ గద్యానికి పేరు పెట్టండి

అ) హైకూ ఆ) త్రిపద ఇ) చందొ విశేషము ఈ) వచన కవిత

## భాగం–ఇ

VII. ఈ క్రింది వానిలో ఒక దానికి 250 పదాలలో వ్యాసము వ్రాయండి 8మా

1.రిజర్వేషన్లు –ఆవశ్యకత

2.జాతీయ సమైక్యత–విద్యార్ధుల కర్తవ్యము 3.నీకు నచ్చిన నాయకుడు

ClassResult.in

## భాగం–ఈ

VIII. ఈ క్రింది ప్రశ్నలకు దిగువనివ్వ బడిన సమాధానములను ఎన్నుకొని రాయండి. 4మా

1. భారతీయుల సంస్కృతి ఏభాషా సాహిత్యాలలో నిక్షిప్తమై ఉంది?

అ) సంస్కృతము ఆ) ఆంగ్లము ఇ) తెలుగు ఈ) యేవీకావు

2. నర భోక్తలు ఎవరు?

అ) లూయీలు ,జార్లు ఆ) ఆఫ్రికన్లు ఇ) భారతీయులు ఈ) నరులనుతినేవారు

3. పాల్ నికేతనము అన్న సంస్థను నడిపినది ఎవరు?

అ) ఉజ్వల ఆ) బీనాదాస్ ఇ) కల్పనా దత్ ఈ) లీలా నాగరాయ్

4.పేర్నాల పెట్టుడు అంటేఏమిటి?

అ) పేర్లు పెట్టడము ఆ) తిట్టడము ఆ) అలుగడము ఈ) వెక్కిరించడము

IX. ఈక్రింది వానిలో రెండు ప్రశ్నలకు సమాధానాలు రాయండి 6మా

1. భాషా చరిత్ర సంస్కృతులకు మధ్య ఉన్న సంబంధాన్ని వివరించండి?
2. మీ పాఠ్య భాగము ఆధరంగా సినారె కవితా వైశిష్ట్యాన్ని తెలుపండి?
3. స్వాతంత్ర్యోద్యమములో విప్లవ మార్గములో పయనించిన స్త్రీలను గురించి తెలుపండి?

4. తెలంగాణ భాష అర్ధవంతమైన భాష చర్చించండి?

X. క్రింది వానిలో ఒక దానికి అర్ధ సందర్భమును వివరించండి 2మా

1. తల్లిపాములసేల ధరియింపనిచ్చు
2. మనకన్నీ మంచివిలే మనదేశము తప్ప

XI. క్రింది వానిలో ఒక ప్రశ్నకు సమాధానమును రాయండి 5మా

1. బెజ్జమహాదేవి లింగమూర్తికై ప్రాణ త్యాగానికి సిద్ధపడిన పైనమును తెలుపండి?
2. ఎలాంటి మార్పు మంచిదని రవ్వల పతాక కవి భావిస్తున్నాడో తెలుపండి?

XII. ఈ క్రింది వానిలో ఒక పద్యానికి ప్రతి పదార్ధమును రాయండి. 6మా

అ. దక్కను రాజ్యమటంచు నకటా ! యిటు దమ్ముని భాగమీక నీ
వెక్కటి మ్రింగ జూచె:దది యెట్లలుగున్/విను,మీనులోలతన్
గ్రక్కున నామిషంబు చవి గాలము మ్రింగిన చాడ్పు సూపె యి
ట్లుక్కివుండైన నీ కొడుకునుల్లము నున్నటు లాడగూడునే?

ఆ. కరితురగాదిఘట్టనయు గాలియు నొంపదె యొంటి నున్నయ
త్తరువు? ననేక భూరుహ వితానము గుంపయి పెర్చి బాధలం
బొరయునె? యన్న దమ్ములను బొందిన నెరి కసాధ్యులట్లు గా
కెరవయి నిల్చినంగెలని కెల్లిదమై పటిపోదు రెంతయున్

XIII. ఈ క్రింది వానిలో ఒక ప్రశ్నకు సమాధానమును రాయండి. 6మా

1. స్వాతంత్ర వాహిని పాఠ్యభాగ సారాంశమును రాయండి?
2. తొలకరి నాటకములోని పాత్రలను పరిచయము చేయండి

XIV. ఒకప్రశ్నకు సమాధానమును రాయండి 8మా

1. నవల లక్షణములను రాయండి? నీవు చదివిన ఒక నవలను గురించి రాయండి?
2. నాటక లక్షణములను రాయండి? ఒక నాటకాన్ని ఉదాహరించండి?

XV. క్రింది వానిలో రెండింటికి సమాధానమును రాయండి 8మా

1. అల్లసాని పెద్దన
2. ధూర్జటి
3. దాశరధి
4. సి.నారాయణరెడ్డి

-End-

ClassResult.in